**06-01-2024** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు ఇప్పుడు ఈ శరీరాన్ని మరచి అనాసక్తులుగా, కర్మాతీతులుగా అయి ఇంటికి వెళ్ళాలి, అందుకే సుకర్మలు చేయండి, ఏ వికర్మలు జరగకూడదు"

ప్రశ్న:- తమ అవస్థను పరిశీలించుకునేందుకు ఏ మూడింటి మహిమను సదా గుర్తుంచుకోవాలి?

జవాబు:- 1. నిరాకారుని మహిమ 2. దేవతల మహిమ 3. స్వయము యొక్క మహిమ. ఇప్పుడు చెక్ చేసుకోండి - నిరాకార తండ్రి సమానంగా పూజ్యులుగా అయ్యామా, వారి గుణాలన్నింటినీ ధారణ చేసామా! దేవతల వంటి రాయల్ నడవడిక ఉందా! దేవతల ఆహార-పానీయాలు, వారి గుణాలు ఏవైతే ఉన్నాయో, అవి మనవిగా అయ్యాయా? ఆత్మ గుణాలేవైతే ఉన్నాయో, ఆ గుణాలన్నింటినీ తెలుసుకొని వాటి స్వరూపముగా అయ్యామా?

ఓం శాంతి. పిల్లలకు అర్థం చేయించడం జరిగింది - ఆత్మల నివాస స్థానము టవర్ ఆఫ్ సైలెన్స్ అనగా శాంతి శిఖరము. ఏ విధంగా హిమాలయ పర్వతము యొక్క శిఖరము ఉంది కదా, అది చాలా ఎత్తుగా ఉంటుంది. మీరు నివసించడము కూడా ఉన్నతోన్నతమైన స్థానములో నివసిస్తారు. వారు పర్వతాల పైకి ఎక్కే ప్రాక్టీస్ చేస్తారు, రేస్ చేస్తారు. పర్వతాలు ఎక్కడంలో కూడా కొందరు చురుకైనవారిగా ఉంటారు. అందరూ పైకి ఎక్కలేరు. పిల్లలైన మీరు ఇందులో రేస్ మొదలైనవి చేయాల్సిన అవసరం లేదు. పతితముగా ఉన్న ఆత్మ పావనముగా అయి పైకి వెళ్ళాలి. దానినే టవర్ ఆఫ్ సైలెన్స్ (శాంతి శిఖరము) అని అంటారు. మరియు ఇదేమో టవర్ ఆఫ్ సైన్స్ (విజ్ఞానము యొక్క శిఖరము). దానికి సంబంధించి పెద్ద-పెద్ద బాంబులు ఉంటాయి. వాటికి సంబంధించి కూడా శిఖరము ఉంటుంది. అక్కడ భయానకమైన వస్తువులను పెడతారు. బాంబులలో విషము మొదలైనవి వేస్తారు. తండ్రి అంటారు - పిల్లలూ, మీరు ఇంటి వైపుకు ఎగరాలి. వారేమో ఇంట్లో కూర్చొనే ఎటువంటి బాంబులు వేస్తారంటే, ఇక అవి అన్నింటినీ అంతం చేసేస్తాయి. మీరైతే ఇక్కడి నుండి పైకి, టవర్ ఆఫ్ సైలెన్స్ వద్దకు వెళ్ళాలి. అక్కడి నుండే మీరు వచ్చారు, మళ్ళీ ఎప్పుడైతే సతోప్రధానముగా అవుతారో అప్పుడు వెళ్తారు. సతోప్రధానము నుండి తమోప్రధానములోకి వచ్చారు, మళ్ళీ సతోప్రధానముగా అవ్వాలి. ఎవరైతే సతోప్రధానముగా అయ్యే పురుషార్థము చేస్తారో, వారు మళ్ళీ ఇతరులకు కూడా మార్గాన్ని చూపిస్తారు. పిల్లలైన మీరు ఇప్పుడు సుకర్మలు చేయాలి. ఎటువంటి వికర్మలు చేయకూడదు. తండ్రి కర్మల గతిని కూడా అర్థం చేయించారు. రావణ రాజ్యంలో మీ దుర్గతి జరిగింది. ఇప్పుడు తండ్రి సుకర్మలను నేర్పిస్తారు. 5 వికారాలు పెద్ద శత్రువులు. మోహము కూడా వికర్మయే. ఏ వికారమూ తక్కువ కాదు. మోహము పెట్టుకోవడం వలన కూడా దేహాభిమానములో చిక్కుకుపోతారు, అందుకే తండ్రి కన్యలకు ఎంతగానో అర్థం చేయిస్తారు. కన్య అని పవిత్రమైనవారిని అంటారు, మాతలు కూడా పవిత్రముగా అవ్వాలి. మీరందరూ బ్రహ్మాకుమార-కుమారీలు. మీరు వృద్ధురాలైనా కానీ బ్రహ్మాకు అయితే పిల్లలే కదా.

బాబా అర్థం చేయిస్తారు - మధురాతి-మధురమైన పిల్లలూ, ఇప్పుడు కుమార-కుమారీ స్థితి నుండి కూడా పైకి వెళ్ళండి. ఏ విధముగా శరీరములోకి మొదట వచ్చారో, అలా మళ్ళీ దీని నుండి బయటకు వెళ్ళిపోవాలి, కృషి చేయాలి. ఒకవేళ ఉన్నత పదవిని పొందాలనుకుంటే ఇంకెవరి స్మృతీ రాకూడదు. మన వద్ద ఏముందని. వట్టి చేతులతో వచ్చాము కదా, అప్పుడు ఏమీ లేదు. ఈ శరీరము కూడా మనది కాదు. ఇప్పుడు ఇక ఈ శరీరాన్ని మర్చిపోవాలి. అనాసక్తులుగా, కర్మాతీతులుగా అయిపోవాలి. ట్రస్టీలుగా అవ్వండి. తండ్రి అంటారు - తిరగండి, విహరించండి కానీ అనవసరమైన ఖర్చు చేయకండి. మనుష్యులు దానాలు కూడా ఎన్నో చేస్తారు. ఫలానావారు గొప్ప దాతలు అని, హాస్పిటళ్ళు, ధర్మశాలలు మొదలైనవి నిర్మించారని వార్తాపత్రికల్లో కూడా వస్తుంది. ఎవరైతే బాగా దానం చేస్తారో, వారికి గవర్నమెంట్ నుండి టైటిల్ లభిస్తుంది. మొదట్లో హిజ్ హోలీనెస్, హర్ హోలీనెస్ అన్న టైటిళ్ళు ఉండేవి. హోలీ అని పవిత్రమైనవారిని అంటారు. ఏ విధముగా దేవతలు పవిత్రముగా ఉండేవారో, అలా తయారవ్వాలి. అప్పుడు అర్ధకల్పం పవిత్రముగా ఉంటారు. చాలామంది - ఇది ఎలా జరుగగలదు, అక్కడ కూడా పిల్లలు జన్మిస్తారు కదా అని అంటారు. అప్పుడు వెంటనే చెప్పండి - అక్కడ రావణుడు ఉండడు. రావణుడి ద్వారానే వికారీ ప్రపంచము తయారవుతుంది. తండ్రి అయిన రాముడు వచ్చి పావనముగా తయారుచేస్తారు. అక్కడ పతితులు ఎవ్వరూ ఉండరు. కొందరు అంటారు - పవిత్రతా విషయము గురించి మాట్లాడను కూడా మాట్లాడకూడదు, శరీరాలు ఎలా నడువగలవు? వారికి - ఒకప్పుడు పవిత్ర ప్రపంచము ఉండేదని కూడా తెలియదు. ఇప్పుడు ఇది అపవిత్ర ప్రపంచము. ఇది ఒక ఆట, వేశ్యాలయము,

శివాలయము... పతిత ప్రపంచము, పావన ప్రపంచము. మొదట సుఖము ఉంటుంది, ఆ తర్వాత దుఃఖము ఉంటుంది. రాజ్యాన్ని ఏ విధముగా తీసుకున్నారు, మళ్ళీ ఎలా పోగొట్టుకున్నారు అని ఒక కథ కూడా ఉంది. దీనిని బాగా అర్థం చేసుకోవాలి. మనం ఓడిపోయాము, మళ్ళీ మనమే విజయాన్ని పొందాలి. సాహసవంతులుగా అవ్వాలి. మీ అవస్థను తయారుచేసుకోవాలి. ఇళ్ళు-వాకిళ్ళలో ఉంటూ, వాటిని సంభాళిస్తూ పవిత్రముగా తప్పకుండా అవ్వాలి. ఎటువంటి అపవిత్రమైన పనినీ చేయకూడదు. మోహము కూడా ఎంతోమందిలో ఉంటుంది. స్వయాన్ని చూసుకోవాలి - నేను మిమ్మల్ని తప్ప ఇంకెవ్వరినీ ప్రేమించను అని ప్రతిజ్ఞ చేసారు కదా, మరి ఇతరులను ఎందుకు ప్రేమిస్తున్నారు. ప్రియాతి ప్రియమైన వస్తువు ఏదైతే ఉందో అదే గుర్తుకు రావాలి, అప్పుడిక మిగిలిన దేహ సంబంధాలన్నింటినీ మర్చిపోతారు. అందరినీ చూస్తూ ఇలా భావించండి - ఇప్పుడు మేము స్వర్గములోకి వెళ్తున్నాము, ఇవన్నీ కలియుగీ బంధనాలు, మేము దైవీ సంబంధములోకి వెళ్తున్నాము. ఇంకే మనుష్యుల బుద్ధిలోనూ ఈ జ్ఞానం లేదు. మీరు తండ్రి స్మృతిలో బాగా ఉన్నట్లయితే సంతోషపు పాదరసము పైకి ఎక్కుతుంది. ఎంత వీలైతే అంత బంధనాలను తగ్గించుకుంటూ వెళ్ళండి. మిమ్మల్ని మీరు తేలికగా చేసుకోండి. బంధనాలను పెంచుకోవలసిన అవసరం లేదు. ఈ రాజ్యాన్ని పొందడానికి ఖర్చు యొక్క అవసరమేమీ లేదు. ఖర్చు లేకుండా విశ్వ రాజ్యాధికారాన్ని తీసుకుంటారు. వారికి మందుగుండు సామాను, సైన్యము మొదలైనవాటిపై ఎంత ఖర్చు అవుతుంది. మీ వద్ద ఖర్చు ఏమీ లేదు. మీరు తండ్రికి ఏదైతే ఇస్తారో, వాస్తవానికి అది ఇస్తున్నట్లు కాదు, తీసుకుంటున్నారు. తండ్రి గుప్తమైనవారు. మ్యూజియంను తెరవండి, హాస్పిటల్, యూనివర్శిటీని తెరవండి అని వారు శ్రీమతాన్ని ఇస్తూ ఉంటారు, వాటి ద్వారా మీరు జ్ఞానాన్ని ప్రాప్తి చేసుకుంటారు. యోగము ద్వారా మీరు సదా కొరకు నిరోగులుగా అయిపోతారు. 21 జన్మల కొరకు ఆరోగ్యము, ఐశ్వర్యము, వాటితోపాటు ఆనందము అయితే ఉండనే ఉంటుంది. ఒక్క క్షణములో ముక్తి-జీవన్ముక్తులు ఎలా లభిస్తాయో వచ్చి అర్థం చేసుకోండి. మీరు ద్వారము వద్దనే అర్థం చేయించవచ్చు. ద్వారము ముందుకు భిక్షం కోసం వస్తారు కదా, అక్కడ మీరు భిక్షం ఇచ్చేటప్పటికి దాని ద్వారా మనుష్యులు ఒక్కసారిగా సుసంపన్నులుగా అయిపోతారు. అలా ఎవరైనా వస్తే, వారిని అడగండి - నీవు భిక్షం ఎందుకు అడుగుతున్నావు? మేము నీకు ఎటువంటి భిక్షమును ఇస్తామంటే, దాని ద్వారా నీవు జన్మ-జన్మాంతరాల కొరకు భిక్షం అడగడం నుండి విముక్తుడివైపోతావు. అనంతమైన తండ్రిని మరియు సృష్టి చక్రాన్ని తెలుసుకోవడం ద్వారా నీవు ఈ విధంగా అవుతావు అని చెప్పండి.

మీ ఈ బ్యాడ్జి కూడా అద్భుతము చేయగలదు. దీని ద్వారా మీరు ఎవరికైనా ఒక్క క్షణములో అనంతమైన వారసత్వాన్ని ఇవ్వగలుగుతారు. సేవను చేయాలి. తండ్రి క్షణములో విశ్వాధిపతులుగా తయారుచేస్తారు. ఆ తర్వాత పురుషార్థముపై ఆధారపడి ఉంటుంది. చిన్నా, పెద్దా అందరికీ బాబాను స్మృతి చేయండి అని చెప్పడం జరుగుతుంది. ట్రైన్ లో కూడా మీరు బ్యాడ్జి ద్వారా సేవ చేయవచ్చు. బ్యాడ్జిని సదా పెట్టుకుని ఉన్నట్లయితే దీనిపై మీరు అందరికీ - మీకు ఇద్దరు తండ్రులు ఉన్నారు అని అర్థం చేయించవచ్చు. ఇద్దరి నుండే వారసత్వము లభిస్తుంది. బ్రహ్మ ద్వారా వారసత్వము లభించదు. వారు మధ్యవర్తి. వారి ద్వారా బాబా మీకు నేర్పిస్తారు మరియు వారసత్వాన్ని ఇస్తారు. మనుష్యులను చూసి, వారిని బట్టి అర్థం చేయించాలి. యాత్రలకు కూడా చాలామంది వెళ్తారు. అవన్నీ దైహికమైన యాత్రలు. ఇది ఆత్మిక యాత్ర. దీని ద్వారా మీరు విశ్వాధిపతులుగా అవుతారు. దైహికమైన యాత్రల ద్వారానైతే ఎదురుదెబ్బలు తింటూ ఉంటారు. మెట్ల వరస చిత్రము కూడా మీతో పాటు ఉండాలి. సేవ చేస్తూ ఉండండి, అప్పుడిక వారికి భోజనము మొదలైనవాటి అవసరం కూడా ఉండదు. సంతోషము వంటి మందు లేదు అని అంటూ ఉంటారు. ధనము లేకపోతే వారికి ఘడియ-ఘడియ ఆకలి వేస్తూ ఉంటుంది. ధనవంతులైన రాజుల కడుపు నిండి ఉన్నట్లుగా ఉంటుంది. వారి నడవడిక చాలా రాయల్ గా ఉంటుంది. వారి మాట తీరు కూడా చాలా ఫస్ట్ క్లాస్ గా ఉంటుంది. మీరు ఏ విధముగా అవుతున్నారు అనేది మీకు అర్థమవుతుంది. అక్కడ అన్నపానాదులు మొదలైనవి చాలా రాయల్టీతో ఉంటాయి. ఎప్పుడూ సమయం కాని సమయానికి తినరు. చాలా రాయల్టీతో శాంతిగా తింటారు. మీరు అన్ని గుణాలను నేర్చుకోవాలి. నిరాకారుని మహిమ, దేవతల మహిమ మరియు మీ మహిమ, మూడింటినీ పరిశీలించండి. ఇప్పుడు మీరు బాబా గుణాలు కలవారిగా అవుతున్నారు, ఆ తర్వాత దేవతల గుణాలు కలవారిగా అవుతారు. కావున ఇప్పుడు ఆ గుణాలన్నింటినీ ధారణ చేయాలి. ఇప్పుడు మీరు దైవీ గుణాలను ధారణ చేస్తున్నారు. శాంతిసాగరుడు, ప్రేమసాగరుడు అని గానం చేస్తారు. ఏ విధముగా, బాబా పూజింపబడతారో అదే విధముగా మీరు కూడా పూజింపబడతారు. బాబా మీకు నమస్తే చేస్తారు. మీకు పూజ కూడా డబుల్ జరుగుతుంది. ఈ విషయాలన్నింటినీ బాబాయే అర్థం చేయిస్తారు. పురుషార్థము చేసి ఈ విధముగా అవ్వండి అని మీ మహిమను కూడా అర్థం చేయిస్తారు. నేను ఆ విధముగా అయ్యానా? అని మీ హృదయాన్ని మీరు ప్రశ్నించుకోవాలి. ఏ విధంగా మనం అశరీరులుగా వచ్చామో, అలానే అశరీరులుగా అయి వెళ్ళాలి. చేతికర్రను కూడా వదలమని శాస్త్రాలలో కూడా ఉంది, కానీ ఇక్కడ

చేతికర్రను వదిలే విషయమేమీ లేదు. ఇక్కడ శరీరాన్ని వదిలే విషయము ఉంది. మిగిలినవన్నీ భక్తి మార్గపు విషయాలు. ఇక్కడ కేవలం తండ్రిని స్మృతి చేయాలి. తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు.

పిల్లలైన మీకు జ్ఞానం లభించింది. మనుష్యులు ఎంతగా గురువుల సంకెళ్ళలో చిక్కుకుని ఉన్నారు అనేది మీకు తెలుసు. అనేక రకాల గురువులు ఉన్నారు. ఇప్పుడు మీకు గురువూ అవసరం లేరు, అలాగే ఏమీ చదవాల్సిన అవసరమూ లేదు. తండ్రి ఒకే ఒక్క మంత్రాన్ని ఇచ్చారు - నన్నొక్కరినే స్మృతి చేయండి, వారసత్వాన్ని స్మృతి చేయండి మరియు దైవీ గుణాలను ధారణ చేయండి. గృహస్థ వ్యవహారములో ఉంటూ పవిత్రముగా అవ్వాలి. ఇక్కడకు రిఫ్రెష్ అయ్యేందుకు వస్తారు. ఇక్కడ - మేము బాబా సమ్ముఖములో కూర్చున్నాము అని భావిస్తారు. అక్కడ ఉన్నప్పుడు, బాబా మధుబన్ లో కూర్చున్నారు అని భావిస్తారు. ఏ విధముగా నా ఆత్మ ఈ శరీరం రూపీ ఆసనముపై కూర్చుందో, అలాగే బాబా కూడా ఈ ఆసనముపై కూర్చున్నారు. బాబా ఏమీ గీత శాస్త్రము మొదలైనవాటిని చేతిలోకి తీసుకోరు. అలాగని ఇతనేదో కంఠస్థము చేసారని కాదు. ఆ విధముగా సన్యాసులు మొదలైనవారు కంఠస్థము చేస్తారు. వీరు జ్ఞానసాగరుడు. బ్రహ్మా ద్వారా అన్ని రహస్యాలను అర్థం చేయిస్తారు. శివబాబా ఎప్పుడైనా ఏ స్కూలుకైనా లేక సత్సంగానికైనా వెళ్ళారా? తండ్రికైతే సర్వస్వమూ తెలుసు. మరి వారికి సైన్స్ తెలుసా? అని ఎవరో అన్నారు. బాబా అంటారు - సైన్సుతో నేనేమి చేసుకోవాలి? నన్ను పిలిచేదే వచ్చి పతితులను పావనంగా చేయమని, దీని కోసం సైన్స్ ఎందుకు నేర్చుకుంటాను. శివబాబా ఫలానా శాస్త్రాన్ని చదివారా? అని అంటారు. అరే, వారిని జ్ఞానసాగరుడు అని అంటారు. అవన్నీ భక్తి మార్గపు శాస్త్రాలు. విష్ణువు చేతికి శంఖ-చక్రాదులను ఇచ్చేసారు, కానీ అర్థము గురించి ఏమాత్రం తెలియదు. వాస్తవానికి ఈ అలంకారాలను బ్రహ్మకు మరియు బ్రాహ్మణులకు ఇవ్వాలి. సూక్ష్మవతనములోనైతే ఈ శరీరమే లేదు. బ్రహ్మ సాక్షాత్కారము కూడా ఎంతోమందికి ఇంట్లో కూర్చుని ఉండగానే అవుతుంది, అలాగే శ్రీకృష్ణుడిది కూడా జరుగుతుంది. దీని అర్థమేమిటంటే - ఈ బ్రహ్మ వద్దకు వెళ్ళినట్లయితే శ్రీకృష్ణుని వలె అయిపోతారు లేక శ్రీకృష్ణుని ఒడిలోకి వచ్చేస్తారు అని. అక్కడ కేవలం యువరాజు సాక్షాత్కారమే జరుగుతుంది. ఒకవేళ నీవు బాగా చదువుకున్నట్లయితే ఈ విధముగా అవ్వగలుగుతావు, ఇది లక్ష్యము-ఉద్దేశ్యము. శ్యాంపుల్ గా అయితే ఒక్కటే చూపిస్తారు కదా. దానిని మోడల్ అని అంటారు. బాబా సత్యనారాయణ కథను వినిపించేందుకు, నరుని నుండి నారాయణునిగా తయారుచేయడానికి వచ్చారని మీకు తెలుసు. మొదటైతే తప్పకుండా యువరాజులుగా అవుతారు. శ్రీకృష్ణుడు వెన్నను తిన్నట్లుగా శాస్త్రాలలో చూపించారు, వాస్తవానికి అది విశ్వరాజ్యాధికారము యొక్క గ్లోబ్. అంతేకానీ చంద్రుడు మొదలైనవాటిని నోట్లో ఎలా చూపించగలరు. రెండు పిల్లులు పరస్పరం పోట్లాడుకున్నట్లుగా చూపిస్తారు, మధ్యలో ఎవరైతే సృష్టికి అధిపతిగా అయ్యారో అతని చేతిలో వెన్నను చూపించారు. ఇప్పుడు స్వయాన్ని చూసుకోండి - నేను ఈ విధముగా అయ్యానా? లేదా? ఈ చదువు ఉన్నదే రాజ్య పదవి కోసము. ప్రజా పాఠశాల అని ఏమైనా అంటారా. ఇది నరుని నుండి నారాయణునిగా తయారయ్యేందుకు పాఠశాల. ఇది గాడ్లీ యూనివర్శిటీ. ఇక్కడ భగవంతుడు చదివిస్తారు. బాబా అన్నారు - ఈశ్వరీయ విశ్వవిద్యాలయము అని వ్రాయండి, బ్రాకెట్ లో యూనివర్శిటీ అని వ్రాయండి. కానీ ఇది వ్రాయడం మర్చిపోతారు. మీరు ఎంత లిటరేచర్ ఇచ్చినా సరే ఏమీ అర్థం చేసుకోరు. ఇందులో సమ్ముఖముగా అర్థం చేయించవలసి ఉంటుంది. అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వము లభిస్తుంది. జన్మజన్మాంతరాలూ మీరు హద్దులోని వారసత్వాన్ని తీసుకుంటూ వచ్చారు. మీరు బ్యాడ్జిపై సేవ చేయవచ్చు. ఎవరైనా వేళాకోళం చేసినా సరే మీరు సేవ చేయవచ్చు. ఇద్దరు తండ్రుల విషయం బాగుంది. ఈ విధముగా చాలామంది తమ పిల్లలకు అర్థం చేయిస్తారు. పిల్లలు కూడా తమ తండ్రికి అర్థం చేయిస్తారు. స్త్రీ పతిని తీసుకొస్తుంది. కొన్నిచోట్ల పోట్లాడుకుంటారు. ఇప్పుడు మీరు తెలుసుకున్నారు, ఆత్మలైన మీరందరూ నా పిల్లలు, వారసత్వానికి హక్కుదారులు. లౌకిక సంబంధములో కూతురు వివాహం చేసుకొని వేరే ఇంటికి వెళ్ళిపోతుంది, దానిని కన్యాదానము అని అంటారు. వేరేవారికి ఇస్తారు కదా. ఇప్పుడు ఆ పని చేయకూడదు. అక్కడ స్వర్గములో కూడా కన్య వేరే ఇంటికి వెళ్తుంది, కానీ పవిత్రముగా ఉంటుంది. ఇది పతిత ప్రపంచము మరియు ఆ సత్యయుగము శివాలయము, పావన ప్రపంచము. పిల్లలైన మీపై ఇప్పుడు బృహస్పతి దశ ఉంది. మీరు స్వర్గములోకైతే తప్పకుండా వెళ్తారు, ఇది తప్పకుండా పక్కాయే. ఇకపోతే పురుషార్థము ద్వారా ఉన్నత పదవిని పొందాలి. మీ హృదయాన్ని ప్రశ్నించుకోవాలి - నేను ఫలానావారి వలె సేవ చేస్తున్నానా. బ్రాహ్మణి (టీచర్) కావాలి అని కాదు, మీరు స్వయమే టీచర్ గా అవ్వండి. అచ్ఛా.

పిల్లలు పురుషార్థము చేయాలి. ఇకపోతే బాబా ఎవరి నుండైనా ధనం తీసుకొని ఏమి చేస్తారు. మీరు వెళ్ళి మ్యూజియం మొదలైనవి తెరవండి. ఇళ్ళు మొదలైనవన్నీ ఇక్కడే అంతమైపోతాయి. బాబా అయితే వ్యాపారి కదా. వారు ఇచ్చిపుచ్చుకొనే వ్యాపారం కూడా చేస్తారు. వారు దుఃఖపు సంకెళ్ళ నుండి విడిపించి సుఖాన్ని ఇస్తారు. ఇప్పుడు బాబా

అంటున్నారు - ఎంతో పోయింది, కొద్దిగానే మిగిలింది... మీరు చూస్తూ ఉంటారు, ఎన్నో గొడవలు జరుగుతాయి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ట్రస్టీగా మరియు అనాసక్తులుగా అయ్యి ఉండండి. ఎటువంటి అనవసరమైన (వ్యర్థమైన) ఖర్చును చేయకండి. స్వయాన్ని దేవతల వలె పవిత్రముగా తయారుచేసుకునే పురుషార్థము చేస్తూ ఉండండి.

2. ఒక్క ప్రియాతి ప్రియమైనవారినే (తండ్రినే) స్మృతి చేయండి. ఎంత వీలైతే అంత కలియుగీ బంధనాలను తేలికపరుచుకుంటూ వెళ్ళండి, పెంచుకోకండి. సత్యయుగీ దైవీ సంబంధములోకి వెళ్తున్నాము అన్న ఈ సంతోషములో ఉండండి.

వరదానము:- పాత స్వభావ-సంస్కారాల భారాన్ని సమాప్తము చేసి డబల్ లైట్ గా ఉండే ఫరిశ్తా భవ

తండ్రికి చెందినవారిగా అయ్యారు కావున మొత్తం భారాన్ని తండ్రికి ఇచ్చేయండి. పాత స్వభావ-సంస్కారాల కొద్దిపాటి భారము మిగిలి ఉన్నా కానీ, అది పై నుండి కిందకు తీసుకొస్తుంది, ఎగిరే కళను అనుభవం చేయనివ్వదు. అందుకే బాప్ దాదా అంటారు - అంతా ఇచ్చేయండి. ఈ రావణుడి ఆస్తిని మీ వద్ద ఉంచుకున్నట్లయితే దుఃఖాన్నే పొందుతారు. ఫరిశ్తా అనగా రావణుడి ఆస్తి కొంచెము కూడా లేకుండా ఉండటము. పాత ఖాతాలన్నింటినీ భస్మము చేయండి, అప్పుడే డబుల్ లైట్ ఫరిశ్తా అని అంటారు.

స్లోగన్:- నిర్భయులుగా మరియు హర్షితముఖులుగా అయ్యి అనంతమైన ఆటను చూసినట్లయితే అలజడిలోకి రారు.

అవ్యక్త సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

బ్రహ్మాబాబాను నడుస్తూ తిరుగుతున్న ఫరిశ్తాగా, బ్రహ్మాబాబాను నడుస్తూ-తిరుగుతూ ఉన్న ఫరిశ్తాగా, దేహ భాన రహితునిగా అనుభవము చేసారు. వారు కర్మలు చేస్తూ, మాట్లాడుతూ, సంభాషణ చేస్తూ, డైరెక్షన్లు ఇస్తూ, ఉల్లాస-ఉత్సాహాలను పెంచుతూ కూడా దేహము నుండి అతీతంగా, సూక్ష్మ ప్రకాశ రూపము యొక్క అనుభూతిని చేయించారు, అలా ఫాలో ఫాదర్ చేయండి. సదా దేహ భానము నుండి అతీతులుగా ఉండండి, ప్రతి ఒక్కరికీ మీ అతీతమైన రూపము కనిపించాలి. దీనినే దేహములో ఉంటూ ఫరిశ్తా స్థితిని కలిగి ఉండటము అని అంటారు.